# కీర్తి

ఎస్.కె.సన్ని

రాజభవనం లాంటి అందమైన భవంతి. ఆ భవంతి ముందున్న పూల తోటలో రంగురంగుల గులాబీలు విరగబూసి అందాన్ని వెదజల్లుతు న్నాయి.

మావల్లే నీకింత అందం వచ్చిందంటూ గులాబీలు భవంతివైపు గర్వంగా తలెత్తి చూస్తున్నట్టున్నాయి. పూలతోటకు ప్రక్కగా ఆకుపచ్చని పట్టుపరుపులాంటి లాన్‌లో ఛైర్‌లో కూర్చుని వెనక్కువాలి, కళ్ళు మూసుకుని ఆలోచనలో పడివున్నారు ఆనందరావుగారు.

ఆ అందమైన భవంతికి రారాజు ఆనందరావుగారు.

డబ్బు కోట్లకి కోట్లు వున్నా, నిరుపేదలు పది మందికి పదిరూపాయలు పంచి ఇచ్చే దానగుణం కన్నా ఆ డబ్బునే పదిరెట్లు చేసే ఆలోచనా అనుభవంగలవారు ఆయన. ఆయన ఒక్కగానొక్క కూతురు కీర్తి.

చిన్నతనంలోనే తల్లిని పోగొట్టుకున్న కూతురికి ఏ లోటూ లేకుండా గారాబంగా పెంచారు ఆనందరావుగారు.

అందానికి మారుపేరైన కీర్తి డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది.

ఇప్పుడు ఆయన ఆలోచనల్లా కూతురి గురించే.

ఆయన నెలనెలా కూతురి పేరిట బ్యాంక్‌లో కొంత డబ్బు డిపాజిట్ చేస్తుంటారు.

బ్యాంక్‌కి ఆయనగానీ లేదా ఆయనకు వీలు లేనప్పుడు కూతురిని పంపించి డిపాజిట్ చేస్తుంటారు.

నిన్నటి రోజు ఆనందరావుగారు డిపాజిట్ చేయడానికి వెళితే పదివేలు విత్‌డ్రా చేసినట్లు తెలిసింది.

తనకు తెలియకుండా తన కూతురు డబ్బు ఎందుకు తీసినట్లు?

ఒకవేళ అవసరమైతే తనను అడిగేదికదా! తనకి ఏ చిన్న వస్తువు కావాల్సి వచ్చినా క్షణాల్లో అందేలా ఏర్పాటు చేసానే! మరి ఆ డబ్బు ఏం చేసినట్లు?

డ్రా చేసి నాలుగురోజులైనా తనతో చెప్పలేదంటే ఇదేదో ఆలోచించాల్సిన విషయమే అనుకుంటూ అలసటగా కళ్ళు మూసుకున్నారు.

"డాడీ! కాఫీ తీసుకోండి" కాఫీ కప్పుతో వచ్చింది కీర్తి.

కూతురి గొంతు వినబడగానే ఆనందరావుగారి ముఖంలో అలసట మాయమయింది.

"ఇదేమిటమ్మా నువ్వు తీసుకువచ్చావు?" అన్నారు కప్పు అందుకుంటూ.

"రంగమ్మ తీసుకువస్తుంటే నేనే తన దగ్గర్నుంచి తీసుకున్నాను" నవ్వుతూ చెప్పింది.

కాఫీ తాగుతూ కూతురి ముఖంలోకి చూసారు ఆనందరావుగారు కనీసం ఇప్పుడైనా డబ్బు ప్రస్తావన తెస్తుందేమోనని.

"డాడీ! నాకు కాలేజీకి టైమవుతోంది. డ్రైవర్ ఎక్కడికెళ్ళాడో తెలియడంలేదు" అంది.

"ఏదో పని వుందని వెళ్ళాడమ్మా. సరేలే. నేనే నిన్ను కాలేజీ దగ్గర డ్రాప్ చేసి ఫ్యాక్టరీకి వెడతాను" అంటూ లేచారు.

"నిజంగానా?" ఆశ్చర్యంగా అడిగింది.

ఎప్పుడూ బిజీగా ఉండే తన తండ్రి తనని కాలేజీ దగ్గర డ్రాప్ చేస్తాననగానే ఆశ్చర్యమేసింది కీర్తికి.

"పది నిముషాల్లో రెడీ అయి వస్తాను సరేనా" అంటూ లోపలికి వెళ్ళిపోయాను.

***

కారు మెల్లగా ముందుకు దూసుకుపోతోంది.

ఆనందరావుగారు మళ్ళీ ఆలోచనలో పడ్డారు. తన కూతురు డబ్బు డ్రా చేసిన విషయం చెప్పడం లేదు.

పోనీ నేనే అడిగితే... అనుకుంటూ ప్రక్కనే కూర్చున్న కూతురి వంక చూసారు. కీర్తి చిరునవ్వుతో తండ్రివంక చూసింది.

వద్దు తన కూతురు మనసు బాధపడితే తను తట్టుకోలేడు అనుకున్నారు.

ఆయన భయం డబ్బు గురించి కాదు, మధ్య తరగతి వారికి యాభై రూపాయలు ఏ లెక్కలోనివో ఆయనకు పదివేలు ఆ పాటివి. ఆయన భయం ఒక్కటే, తన కూతురు ఏదైనా తప్పు చేస్తున్నదా?

"డాడీ!" మెల్లగా పిలిచింది కీర్తి.

"ఏమ్మా?"

"డాడీ! సాయంత్రం మీరు ఫ్రీగా వుంటారా?" అడిగింది.

"ఎందుకమ్మా?" అర్థంకాక అడిగారు.

"ఏంలేదు డాడీ. మీతో ఓ విషయం మాట్లాడాలి?"

"చెప్పమ్మా"

"ఇప్పుడొద్దు డాడీ. కాలేజీ వచ్చేసింది. సాయంత్రం చెబుతాను" అంటూ కాలేజీ దగ్గర దిగిపోయింది కీర్తి.

కూతురు వెళ్ళిపోయిన తరువాత కారు స్టార్ట్ చేయబోతున్న ఆనందరావుగారికి అక్కడ కొంత మంది అమ్మాయిలు గుంపుగా నిలబడి మాట్లాడుకోవడం చెవిన పడింది.

"ఏయ్ రోజా! నీకో విషయం చెప్పనా" అంది ఓ అమ్మాయి.

"ఏమిటే?" అంది ప్రక్కనున్న అమ్మాయి.

"మా డాడీకి మస్కాకొట్టి రెండువేలు తీసుకొచ్చాను" నవ్వుతూ అంది ఆ అమ్మాయి.

"ఎందుకే?" ఆసక్తిగా అడిగింది.

"రేపు వేలంటైన్స్ డే కదా. నా బోయ్‌ఫ్రెండ్‌కి గిఫ్ట్ ఇద్దామని" అంది.

"ఓస్ ఇంతేనా. నేనైతే కాలేజీలో కల్చరల్ ప్రోగ్రామ్స్ వున్నాయని అబద్ధం చెప్పి అయిదు వేలు తీసుకున్నాను" అదేదో ఘనకార్యం చేసినట్లు గర్వంగా చెప్పింది.

అదేదో పెద్ద జోక్ అయినట్లు అందరూ పగలబడి నవ్వారు.

ఆనందరావుగారు గట్టిగా నిట్టూరుస్తూ కారు స్టార్టు చేసారు.

రయ్యిన దూసుకుపోతోంది కారు ఆయన ఆలోచనల్లాగే.

ఏం కాలేజీ చదువులో! తల్లిదండ్రులు వేలకు వేలు ఖర్చు పెట్టి ఏదో ఉద్ధరిస్తారని ఎంతో నమ్మకంగా కాలేజీకి పంపిస్తే వీళ్ళు చదివే చదువుకు సార్థకత తెస్తారో లేదో తెలియదుగానీ యవ్వనంలోకి అడుగు పెట్టగానే ప్రేమలో పడకపోతే అదేదో తప్పుగా, నామోషీగా ఫీలయిపోతున్నారు. నేటి జనరేషన్ అలా వుంది అనుకుంటూ ఒక్కసారిగా ఏదో గుర్తుకు వచ్చినట్లు ఆయన గుండె వేగంగా కొట్టుకోవడం ప్రారంభించింది.

అంటే తన కీర్తి కూడా డబ్బు తీసింది బోయ్‌ఫ్రెండ్‌కు గిఫ్ట్ ఇవ్వడానికేనా?

అందుకే తనతో చెప్పలేదా? కీర్తి ఎవరినైనా ప్రేమిస్తోందా? మనసులో ఎన్నో రకాల ఆలోచనలు.

ఏ అనామకుడినైనా ప్రేమించి తననే పెళ్లి చేసుకుంటాను అని పట్టుబడితే తన జీవితమేమైపోతుంది.

ఇన్నాళ్ళు కాలులో చిన్న ముల్లు కూడా గుచ్చుకోకుండా పూలబాటనే నడిచిన తను ఇప్పుడు తెలిసీ తెలియని వయసులో ముళ్ళబాటనే నడుస్తానంటే నేనేమైపోవాలి?

ఆనందరావుగారికి ఒక్కసారిగా భయం ఆవహించింది.

చూస్తూ చూస్తూ తన కూతురిని ముళ్ళబాటలో తోయలేను కదా అని మనసు ఒకవైపు ఆక్రోశిస్తూ వున్నా తన కూతురు అలాంటి తప్పు చేయదు అనే ఆశ మరోవైపు లాగుతోంది.

ఎటూ తేల్చుకోలేకపోతున్నారు ఆయన. ఈ ప్రేమ అనే మైకం కమ్ముకుని ఎంతోమంది తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు.

'భగవంతుడా! నా కూతురు జీవితం అలా కాకూడదు. తను హాయిగా ఉండేట్లు చూడు స్వామీ' ప్రాణప్రదంగా ప్రేమించిన భార్య చనిపోగానే నాస్తికుడిగా మారిపోయిన ఆనందరావుగారు ఆ సమయంలో భగవంతుడిని ప్రార్థించక తప్పలేదు.

★★★

లాన్‌లో కుర్చీలో కూర్చుని ఫైల్స్ చూస్తున్నారు ఆనందరావుగారు.

చూస్తున్నారన్న మాటేగానీ ఆయన ఆలోచనలన్నీ కూతురు ఏం చెబుతుందా అని టెన్షన్‌గా వుంది.

"డాడీ! ఏం చేస్తున్నారు?" తండ్రి ఎదురుగా వచ్చి కూర్చుంది కీర్తి.


కూతురి వంక తలెత్తి చూసారు.

ఏమీ ఎరుగని అమాయకపు బొమ్మలా వుంది.

"డాడీ! మీ దగ్గర ఓ విషయం దాచాను డాడీ మెల్లగా అంది.

"ఏమిటమ్మా?" ఆదుర్దాగా వుంది ఆయనకు

"బ్యాంకులో నుండి పదివేలు డ్రా చేసాను. ఆ డబ్బు..." ఏదో చెప్పబోయేంతలో గేటు తీసుకుని





## కీలకం

మహిమాచౌదరి సినిమాలంటే అందరికీ ఆసక్తే. ఎందుకంటే ఆమె సమ్మోహనమైన రూపాన్ని చూడడానికి ఎదురుచూస్తుంటారు జనం. అన్నట్టు తనూజా చంద్రా కూడా ఇప్పుడిలాగే ఆలోచిస్తున్నాడు. ఆయన నిర్మిస్తున్న కొత్త చిత్రం ఫిల్మ్‌స్టార్‌లో ఓ హాట్ సాంగ్ మనకి దర్శనం ఇవ్వబోతోంది. ఇంతకీ అసలు సంగతేంటంటే ఈ సాంగ్‌కి యు సర్టిఫికెట్ ఇవ్వడానికి సెన్సార్ బోర్డ్ అంగీకరించకపోవడంతో దిక్కులేక ఆ సాంగ్‌లో కొన్ని సన్నివేశాల్ని రీ సెన్సార్ చేయకతప్పలేదంట. సెన్సార్ కత్తెర పడిన ఈ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలని ఉంటే సినిమా విడుదలయ్యేవరకూ ఆగకతప్పదు.

ఓ ముసలావిడ వంగి మెల్లగా నడుస్తూ వస్తోంది. మాసిపోయిన చీర, చిరుగుల పట్టు జాకెట్టు,

తైల సంస్కారం లేని జుట్టు. బీదతనమంతా తన ముఖంలోనే వున్నట్లుగా వుంది.

ఆవిడ మెల్లగా నడుచుకుంటూ కీర్తి దగ్గరకు వచ్చింది. కీర్తి ఆ ముసలావిడను చూస్తూనే-

"మునెమ్మా! నీ మనవడికి ఎలా వుంది?'' ఆదుర్దాగా అడిగింది.

ఆ ముసలావిడ కళ్ల నీళ్లతో "అంతా నీ దయ తల్లీ. నువ్వు ఆదుకోబట్టి నా మనవడు బతికి బయటపడ్డాడు. లేకపోతే నా కొడుకు కోడలితోపాటు ఆడ్ని కూడా వదులుకోవాల్సి వచ్చేది. నువ్వు చేసిన సహాయానికి నీ కాళ్లమీద పడదామంటే నువ్వు సిన్నదానివి. అందుకే గుడికి వెళ్లి నువ్వు సల్లగా వుండాలని దేవుడ్ని కోరుకుని ప్రసాదం తీసుకొచ్చాను. తీసుకో తల్లీ'' అంటూ కీర్తి చేతిలో ప్రసాదం ఇచ్చి, నుదుటిన కుంకుమ పెట్టి "నువ్వు నూరేళ్ళు సల్లగా ఉండు తల్లీ' ఆప్యాయంగా అంది.

ఆనందరావుకి ఏమీ అర్థం కాలేదు. కానీ ఆ ముసలావిడ చూపే కృతజ్ఞతాభావానికి, తన కూతురి కళ్లల్లో కదలాడే సంతోషం చూస్తే ముచ్చటేసింది ఆయనకు.

ఇద్దరి వంకా మౌనంగా చూస్తూ ఉండిపోయారు.

ఆ ముసలావిడ ఆనందరావుగారి దగ్గరకు వచ్చింది.

"అయ్యా! మీ బిడ్డ దయవున్న మారాణి. పది పైసలు దానం చేయాలన్నా వెనుకాడే ఈ రోజుల్లో మీ బిడ్డ పదివేలు ఖర్చుపెట్టి నా మనవడ్ని కాపాడిందయ్యా. ఈ తల్లిని కన్న మీరెంతో గొప్పోరయ్యా'' అంటూ వంగి దండం పెట్టబోయింది.

కీర్తి వారించింది.

ఆవిడ కీర్తి చేతులను కళ్లకద్దుకుని వెళ్లిపోయింది.

ఆ ముసలావిడ మాటలు ఆనందరావుగారికి సూదితో చిన్నగా గుచ్చినట్టున్నా తన కూతురిని అభినందించినందుకు అదీ ఒక తియ్యటి బాధగానే అనిపించింది.

కీర్తి తండ్రి దగ్గరకు వచ్చి "డాడీ! ఆ ముసలావిడ మా కాలేజీలో స్వీపర్‌గా పని చేస్తోంది'' అంటూ చెప్పబోయేంతలో-

"నాకంతా అర్థమయిందమ్మా. ఆవిడ కొడుకు, కోడలు యాక్సిడెంట్‌లో చనిపోతే, ఆ యాక్సిడెంట్‌లో గాయపడ్డ ఆవిడ మనవడ్ని నువ్వు హాస్పిటల్‌లో చేర్పించి ట్రీట్‌మెంట్ ఇప్పించావు. అంతేనా'' అన్నారు.

"అవును డాడీ. కాలేజీలో అందరిదగ్గరా కొంచెం కొంచెం ఫండ్ కలెక్ట్ చేసి ఆవిడకిచ్చాను. అవి ఆవిడ కొడుకు, కోడలు దహన సంస్కారానికి ఉపయోగపడ్డాయి.

ఇక గవర్నమెంటు హాస్పిటల్‌లో చేర్పించిన ఆ బాబుని ఎవ్వరూ పట్టించుకోకపోతే నేనే మంచి హాస్పిటల్‌లో చేర్పించి ట్రీట్‌మెంట్ ఇప్పించాను. డాడీ!

చిన్నప్పుడే అమ్మను పోగొట్టుకున్న నన్ను నువ్వు కళ్లల్లో పెట్టుకుని పెంచావు. మరి ఆ అదృష్టం అందరికీ దొరకదు కదా డాడీ. అందుకే ఆ బాబుకు నా చేతనైన సహాయం చేసాను. ఇలాంటివి మీకు ఇష్టం ఉండదని చెప్పలేకపోయాను. సారీ డాడీ'' బాధగా అంది.

మనం కష్టపడి సంపాదించే డబ్బు ఇతరులకు దానం చేసే పిచ్చి పనికన్నా మరోటి లేదు అని గర్వంగా వాదించే ఆనందరావు సైతం కూతురి మాటలకు తలొంచక తప్పలేదు.

"లేదమ్మా నువ్వు చాలా మంచిపని చేసావు'' కూతుర్ని అభినందిస్తూ అన్నారు.

ఇంత వున్నతమైన భావాలున్న కూతుర్ని అనుమానించినందుకు లోలోపల గిల్టీగా ఫీలయ్యారు ఆయన.

ఈ ఈడు అమ్మాయిలు వీలు దొరికితే చాలు బోయ్‌ఫ్రెండ్‌ను కలవాలనో, పార్కులకో, పిక్నిక్‌లకో, హోటళ్లకో విచ్చలవిడిగా తిరిగే ఈ రోజుల్లో తన కూతురు సంఘసేవ చేస్తుందనుకుంటే గర్వంగా అనిపించింది ఆనందరావుకు.

ఏ నిముషాన తన కూతురికి కీర్తి అని పేరు పెట్టారోగానీ నిజంగా తన బిడ్డ తన పేరుకు సార్థకత తెస్తుంది అనుకుంటూ కీర్తి తలమీద ఆప్యాయంగా నిమిరారు.

"ఇక నుండి నువ్వు ఎవ్వరికి హెల్ప్ చేయాలన్నా నా సహాయం నీకు తప్పకుండా వుంటుంది సరేనా'' అంటూ కూతుర్ని అక్కున చేర్చుకున్నారు.

తండ్రి తనని అర్థం చేసుకున్నందుకు సంతోషంతో తండ్రిని గట్టిగా కావలించుకుంది కీర్తి.

వీళ్లిద్దరి అనుబంధాన్ని చెట్టుపై నుండి చూస్తున్న పక్షులు కిలకిలమంటూ నవ్వుతూ ఎగిరిపోయాయి.

తోటలోని రంగురంగుల గులాబీలు చిరుగాలి చక్కిలిగింతలు పెట్టగా నవ్వుతూ తలలూపాయి.

★

